# మాట్లాడే నైపుణ్యానికి ముఖ్యమైన సూచనలు



## 1 పిల్లలను ఎదురుగా చూస్తూ, మాట్లాడేటప్పుడు వారి కళ్ల స్థాయిలో ఉండండి.



## 2. వారి దృష్టిని ఆకర్షించండి

ఉదాహరణకు:

- వారిని పేరుతో పిలవండి




- వినడానికి ఒక దృశ్య సంకేతం చూపించండి
- సెన్సరీ ఆటబొమ్మను ఉపయోగించండి (సూచనలు ఇవ్వబోయే సమయంలో దాన్ని తీసేయండి)



## 3. మీ మాటలను మీరు పరిశీలించండి

- చిన్న, సులభమైన వాక్యాలు ఉపయోగించండి
- ముఖ్యమైన పదాలను మళ్లీ మళ్లీ చెప్పండి
- ముఖ్యమైన పదాలకు సంకేతాలు చూపండి
- ప్రశ్నలు వేయకుండా అభిప్రాయాన్ని చెప్పండి.
- ప్రత్యేకంగా మెచ్చుకోండి.
- పిల్లకు ఆలోచించడానికి సమయం ఇవ్వండి







## 4. మీరు ప్రతిరోజూ మీ పిల్లతో ఆడుకోవడానికి సమయం కేటాయిస్తున్నారా?

**ఆటల కోసం ఒక ప్రదేశం ఏర్పాటు చేయండి.**

- సౌకర్యమైన ప్రదేశాన్ని ఎంచుకోండి.
- అన్ని బొమ్మలను ఒక పెట్టెలో ఉంచండి.
- మట్టి, ప్లేడో వంటి సెన్సరీ ఆటల సాధనాలను ప్రోత్సహించండి
- పిల్లవాడు పెట్టెను పరిశీలించి, అందులో నుండి ఒకటి లేదా రెండు వస్తువులు తీసుకునేలా ప్రోత్సహించండి





**OWL పద్ధతిని ఉపయోగించండి**

**(O)పరిశీలన**

మీ పిల్లవాడి అవసరాలు, దృష్టి, ముఖ కవళికలు మరియు శరీర భాషను పరిశీలించండి.

**(W)వేచి ఉండండి**

పిల్లవాడు స్పందించే వరకు వేచి ఉండండి. వారి గురించి మీరు మాట్లాడకండి లేదా సమాధానం చెప్పకండి. ఉదాహరణకు, పిల్లలతో ఆడుతున్నప్పుడు తరచుగా ఆదేశాలు ఇవ్వడం లేదా ప్రశ్నలు అడగడం చేయకండి.

**(L )వినండి**

పిల్లవాడి మాటలను ఏకాగ్రతతో వినండి. ఇలా చేయడం వల్ల వారికి మాట్లాడేందుకు భద్రతా భావన మరియు ప్రోత్సాహం కలుగుతుంది.

**ఆటలలో భాగస్వామ్యం అవ్వండి.**

మీ పిల్లవాడు చేస్తున్న పనిని అనుకరిస్తూ ఆటలలో పాల్గొనండి.
(ఉదాహరణకు: మీ పిల్లవాడు కారుని తన తల మీద తిప్పుతున్నట్లయితే, మీరు కూడా మీ తల మీద అలాగే తిప్పండి.
మీ పిల్లవాడు మీ చర్యను ఎలా గమనిస్తాడో, మీతో ఎలా కలసి పాల్గొంటాడో చూడండి.)



**ప్రతి సంభాషణలో స్పష్టంగా మాట్లాడండి**

"ఇది ఏమిటి?' లేదా 'నీవు ఏమి చేస్తున్నావు?' అని అడగకుండా, పిల్లవాడు చేస్తున్న పనిని గురించి చెప్పండి. ఇలా చేయడం వల్ల, వారు గమనించడానికి ప్రోత్సాహం పొందుతారు, ఏం జరుగుతోంది అనేది తెలుసుకుంటారు, చేస్తున్న పనిని తిరిగి చెప్పడం ద్వారా భాషా అభివృద్ధికి తోడ్పడుతుంది. (ఉదాహరణకి: 'చూడండి! కారు తిరుగుతోంది... తిప్పు, తిప్పు అని చెప్పవచ్చు.)

**ఆట వస్తువులను సర్దిపెట్టించడం**

ఆట ముగిసిన తర్వాత ముగిసిన సంకేతాన్ని చూపించి పిల్లవాడిని ఆట వస్తువులను సర్దిపెట్టేలా ప్రోత్సహించాలి.



**ఆట అనేది పిల్లల భాషా నైపుణ్యాలను ఉత్తేజపరచడానికి మరియు అభివృద్ధి చేయడానికి ఒక అద్భుతమైన అవకాశం.**
పిల్లలు ఎలా ఆడుతారో అది వారి అభివృద్ధికి కూడా ఒక ముఖ్య సూచిక.
**మీ పిల్లలతో ఆడేటప్పుడు ఈ క్రింది అంశాలను గమనించండి:**

**ఏకాగ్రతా వ్యవధి**

- వారు తమకు ఇష్టమైన బొమ్మ/ఆట/పనిపై ఎంతసేపు దృష్టి సారించారు?
- పిల్లవాడు ఇతరులతో భాగస్వామ్యం అవుతున్నాడా? అంటే, మరొకరితో ఒక వస్తువుపై భాగస్వామ్య ఆసక్తి కనబరిచారా?

**వినే సామర్థ్యం**

- మీ సూచనలను వింటున్నారా?

**అర్థం చేసుకునే సామర్థ్యం**

- వారు మీ సూచనలను పాటించారా మరియు తన వంతు కోసం వేచి ఉండటానికి ప్రయత్నించారా?
- ఆట సమయంలో వారి భాష పరస్పర చర్యకు ఉపయోగపడిందా?
- తాను గమనించిన విషయాలను మీకు తెలియజేశాడా?

**ఆటలో పాల్గొనే ఆసక్తి**

- వారి కోరికలను తెలుపుతున్నారా?



Nayi Disha
inform · connect · empower
Where Hope Meets Courage


Copyrriightt 2022